# సిపిఐ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయండి.

## -18న ఖమ్మంలో జరుగు శతాబ్ది ఉత్సవ ర్యాలీని విజయవంతం చేయండి.

## -సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి రంగనాయుడు

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా జనవరి 03:** సిపిఐ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని, 18న ఖమ్మంలో జరుగు శతాబ్ది ఉత్సవ ర్యాలీని విజయవంతం చేయండని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె. రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు పిలుపునిచ్చారు. నంద్యాల సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రామాంజనేయులు మాట్లాడుతూ ఈనెల 18న ఖమ్మంలో జరుగు శతాబ్ది ఉత్సవ ర్యాలీలో నంద్యాల నుండి అధిక సంఖ్యలో సిపిఐ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేలాది సంఖ్యలో పాల్గొనాలని కోరారు. సిపిఐ 100 సంవత్సరాల శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా రెండు ఉభయ తెలుగు రాష్ట్రాల ఆధ్వర్యంలో దాదాపు 5 లక్షల మందితో ఖమ్మం పట్టణాన్ని ఎర్ర సముద్రంగా మార్చబోతున్నామన్నారు. ఈ సమావేశాలలో సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా జాతీయ కార్యదర్శులు కె. రామకృష్ణ, వెంకటరెడ్డి,ఉభయ తెలుగు రాష్ట్రాల కార్యదర్శిలు కూనంనేని సాంబశివరావు, జి. ఈశ్వరయ్యలు ముఖ్య అతిధులు పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. భారత జాతీయ ఉద్యమంలో సిపిఐ సంపూర్ణ స్వాతంత్రం కావాలని తీర్మానం చేయడం జరిగిందని, మీరట్, కాన్పూర్ కుట్ర కేసులను ఎదుర్కొన్న ఘన చరిత్ర సిపిఐదన్నారు. తెలంగాణ నిజాం నవాబుకు వ్యతిరేకంగా భూ పోరాటాలు చేసి దాదాపు నాలుగువేల మంది కమ్యునిస్టు నాయకులు అసువులు భాసారన్నారు.




సోషలిస్ట్ సమాజం కావాలనే లక్ష్యసాధనతో సిపిఐ పనిచేస్తుందన్నారు. భూమి లేని నిరుపేదలకు సిపిఐ అండగా ఉండి భూ పోరాటం ద్వారా వారికి భూములను ఇప్పించిన ఘనత చరిత్ర సిపిఐదన్నారు. అమెరికాలోని న్యూయార్క్ నగరానికి మేయర్ గా ఒక సోషలిస్టు భావాలున్న వ్యక్తి గద్దెనెక్కాడని ఆయన గుర్తు చేశారు. బిజెపి మత విద్వేషాలు రెచ్చగొడుతుందని, ఖమ్మంలో జరగబోయే సిపిఐ రెండు రోజుల జాతీయ సమావేశాల్లో వీటిపై చర్చ జరుగుతుందన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు బిజెపి కుట్ర పన్నుతుందన్నారు. రైతుల ఆత్మహత్యలు పెరిగిపోయాయని, కార్మికుల 44 చట్టాలను నాలుగు కోడ్ లుగా మార్చి కార్మికులకు అన్యాయం చేస్తుందని బిజెపిని ఎండగట్టారు. కూటమి ప్రభుత్వం బిజెపి బాటలోనే నడుస్తుందని, అమరావతి రాజధానిగా ఒకే చోట పాలనను కేంద్రీకరించి వేల ఎకరాల భూములను సేకరిస్తుందని ఆరోపించారు. రాయలసీమ ప్రాంత అభివృద్ధిని పట్టించుకోవడంలేదని ఆయన ఆరోపించారు. చంద్రబాబు ఇచ్చిన వాగ్దానాల్లో గ్రామీణ ప్రాంతాలకు మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాలకు రెండు సెట్ల స్థలం, ఇంటి నిర్మాణానికి 4,00,000 ఆర్థిక సహాయం రెండు సంవత్సరాలు కావస్తున్నా ఇవ్వలేదని ఆయన పేర్కొన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ సిపిఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా జనవరి 18న జరగబోయే భారీ ర్యాలీలో నంద్యాల నుండి దా దాదాపు వెయ్యి మందితో ర్యాలీగా తరలి వెళ్లేందుకు ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నామని సిపిఐ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. చంద్రబాబు ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తుందని, విశాఖలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకుల మీద రౌడీషీట్లు తెరిచిందని, విద్యార్థులను ఎన్నికల ముందు వాడుకున్న నారా లోకేష్ ఇప్పుడు వారి పైనే కేసులు పెట్టడం దారుణమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పౌరసరఫరాల శాఖలో కేజీ చక్కర ఇస్తామని అర కేజీ చెక్కర మాత్రమే ఇస్తున్నారని, బయట మార్కెట్లో అర కేజీ 20 రూపాయలుండగా రేషన్ షాపుల్లో 17 రూపాయలకు ఇస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ విషయాన్ని రాష్ట్రవ్యాప్తంగా పార్టీ తరఫున ప్రభుత్వం నిలదీస్తామని పేర్కొన్నారు ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబాఫక్రుద్దీన్, సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పబ్లిక్ టాయిలెట్ పారిశుద్ధ్య కార్మికుల వేతనాల దోపిడీ.

### కాంట్రాక్టర్ సంజీవ్ కుమార్ పై చర్యలు తీసుకొని కాంట్రాక్టర్ రద్దు చేయాలి.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 03:** నంద్యాల మున్సిపల్ పట్టణంలో గత అనేక సంవత్సరాల నుండి పబ్లిక్ టాయిలెట్స్ పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తున్నారు. అయితే ప్రభుత్వం నుండి కాంట్రాక్టర్ సంజీవ్ కుమార్ సులబ్ ఇంటర్నేషనల్ స్వచ్ఛంద సేవ సంస్థ పేరుతో ప్రభుత్వంతో కార్మికురాలకు 16 వేల వేతనం ఉండగా పారిశుద్ధ కార్మికులకు కేవలం ఐదు వేల నుండి 8000 వరకు మాత్రమే వేతనం చెల్లిస్తూ అది కూడా మూడు నాలుగు నెలలుకోసారి ఇస్తూ కార్మికులను శ్రమ దోపిడీ చేస్తూ ప్రభుత్వం నుండి పారిశుద్ధ కార్మికుల వేతనాల కోసం లక్షల రూపాయలు దండుకొని ఇటు ప్రభుత్వానికి కార్మికులకు మోసం చేయడమే కాక వేతనాలు పెంచాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తే పనిలో నుండి తీసేస్తానని కార్మికులు బెదిరించడం సంబంధిత అధికారులు లావాదేవీలతో నడిపి మేనేజ్ చేసుకుంటూ కార్మికులకు న్యాయం చేయాల్సినటువంటి లేబర్ కార్యాలయాల అధికారులు చర్యలు చేపట్టనుందున కాంట్రాక్టర్ సంజీవ కుమార్ ఇష్టారాజ్యంగా వ్యవ హరిస్తున్నారని ఇలాంటి కాంట్రాక్టరు సంజీవ కుమార్ పై చర్యలు తీసుకొని కాంట్రాక్టును వెంటనే రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సుంకయ్య ఏఐటీయూసీ జిల్లా నాయకులు పి.మురళీధర్ ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు ఏఐటీయూసీ అనుబంధ పబ్లిక్ టాయిలెట్ పారిశుద్ధ యూనియన్ నాయకురాళ్ళు రాష్ట్ర ప్రభుత్వాన్ని జిల్లా కలెక్టర్ ని సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. పరిష్కారం చేయకపోతే సోమవారం నుండి ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పబ్లిక్ టాయిలెట్ పారిశుధ్య కార్మిక యూనియన్ నాయకురాలు ఈశ్వరమ్మ కాశమ్మ లక్ష్మీదేవి సుబ్బమ్మ సునీత మద్దమ్మ నాగలక్ష్మి నిర్మలమ్మ అనేకమంది కార్మికులు పాల్గొన్నారు.

## రావుస్ కళాశాలలో ట్రాఫిక్ పై విద్యార్థులకు అవగాహన సదస్సు

### ట్రాఫిక్ సి చాంద్ భాషా ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం.

### ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కళాశాల ప్రిన్సిపల్ సుంకయ్య.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా జనవరి 03:** నంద్యాల పట్టణంలోని శ్రీనివాస నగర్ లో ఉన్న రావుస్ కళాశాల నందు ట్రాఫిక్ సిఐ చాంద్ బాషా ఆధ్వర్యంలో ట్రాఫిక్ పైన విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపల్ సుంకయ్య హాజరయ్యారు.ఈ సందర్భంగా సిఐ చాంద్ బాషా మాట్లాడుతూ.. విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని 18 సంవత్సరాల లోపు వరకు టు వీలర్ నడపకూడదని చెప్పారు. డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, గొడవలకు వెళ్ళొద్దని, కష్టపడి చదివి మంచి ఉద్యోగం తెచ్చుకుని మీ తల్లిదండ్రులను గురువులను గౌరవించాలని అలాగే మీరు మంచి ఉద్యోగం తెచ్చుకున్న తర్వాత మీ స్నేహితులు ఇబ్బందులతో మీ గురువులు ఇబ్బందిగా ఉన్నచో వారికి సహాయం చేసే స్థాయికి ఎదగాలని తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రోడ్డు సుంకయ్య మాట్లాడుతూ విద్యార్థులు 18 సంవత్సరాలు దాటిన తర్వాత ప్రతి ఒక్కరు లైసెన్స్ తీసుకోవాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, హెల్మెట్ ధరించవలెనని తెలియజేస్తూ ప్రజల ప్రాణాలను కాపాడుతున్న పోలీసు వారికి సహకరించవలెనని తెలియజేస్తూ మీ తల్లిదండ్రులు మీ మీద ఎన్నో ఆశలతో చదివిస్తున్నారని వాటిని గమనించి మెలగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, ఇన్చార్జులు ఆఫీసు సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.




## ఐ ఐ టీ కళాశాలలో రూ. 26 లక్షలతో దార్మెంటరీ భవనం కోసం భూమి పూజ.

### నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా జనవరి 03:** నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గం కల్లూరు మండలం చిన్నటేకూరు గ్రామంలోని ఐఐటీ కళాశాలలో విద్యార్థుల సౌకర్యార్థం గెయిల్ ఇండియా లిమిటెడ్ సి ఎస్ ఆర్ నిధుల సహకారంతో రూ.26 లక్షలతో నిర్మించనున్న డార్మంటరీ నూతన భవనం నిర్మాణం కోసం శనివారం నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో డీ సీ ఎల్ శ్రీదేవి, జిల్లా టీడీపీ మాజీ ఉపాధ్యక్షులు మల్లెల పుల్లారెడ్డి, మాజీ ఎంపీపీ బాల వెంకటేశ్వర రెడ్డి, మాజీ జెడ్పీటీసీ వెంకటేశ్వర్లు, చిన్నటేకూరు రామాంజనేయులు, మద్దిలేటి, మధు స్వామి తదితరులు పాల్గొన్నారు. అనంతరం చిన్న టేకూరు గ్రామ పెద్దలు, గ్రామస్థులు భారీ కేక్ కట్ చేసి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

# తిరుగులేని ప్రజా నాయకుడు..

## ప్రజల్లో చెరగని అభిమానం ఆయన సొంతం..!

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ సీనియర్ న్యాయవాది తాతిరెడ్డి తులసి రెడ్డి.









**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 03:** నంద్యాల పట్టణంలో నూతన సంవత్సర సందర్భంగా పద్మావతి నగర్ లో పార్కు ఎదురుగా ఉన్నటువంటి సీనియర్ న్యాయవాది ,మార్క్ఫెడ్ డైరెక్టర్ శ్రీ తాతిరెడ్డి తులసి రెడ్డి పట్ల ప్రజలలో చెరగని అభిమానం, నాయకుడి పట్ల ప్రజలకు ఉన్న విశ్వాసం వెల కట్టలేనిది. ప్రజా నాయకుడు ఆయనే తాతిరెడ్డి తులసి రెడ్డి. ప్రజలు తమ నాయకుడి పై ఉంచే అచంచలమైన నమ్మకము అభిమానమే నిజమైన ప్రజానాయకుడిని నిలబెడుతుంది. దీనికి నిదర్శనం ఒకటవ తేదీ నుండి నిన్నటి రోజు వరకు పోటెత్తిన జనం ఆ ఆనందం అభిమానం కనులారా చూసినవారికి చూసినంత కనిపించింది. ఆయన ప్రజల కోసం నిస్వార్థంగా పని చేస్తూ వారి సమస్యలను వింటూ పరిష్కరిస్తూ వారికి నిత్యం ఆఫీసులో అందుబాటులో ఉండే నాయకుడికి ఈ విధమైన అభిమానం విశ్వాసం లభిస్తుంది. ఇది నాయకుడి నిజాయితీ నిబద్ధత ధైర్యం ప్రజల పట్ల ప్రేమ వంటి గుణాల వల్ల వస్తుంది. ప్రజా నాయకుడికి ఉన్న లక్షణాలు తాతిరెడ్డి తులసి రెడ్డి గారికి మెండుగా ఉన్నాయిప్రజా నాయకుడు, నిబద్ధత నిజాయితీ కల నాయకుడు ప్రజల సమస్యలను అర్థం చేసుకొని వారి సమస్యలను పరిష్కరించడానికి చిత్తశుద్ధితో పనిచేయడమే ఆయన లక్ష్యం, నిరంతరం ప్రతిరోజు ఉదయం తన పూజా కార్యక్రమం అయిన అనంతరం 10 గంటల సమయంలో తన ఆఫీసు చాంబర్లో ప్రజలతో మమేకమై వారి సమస్యలను నేరుగా విని పరిష్కరించడానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారికి సహకరించి వారికి న్యాయం చేయడమే తన లక్ష్యంగా కొనసాగించడం వల్లనే ఇంత ప్రజా అభిమానం పొందగలిగాడు. ధైర్యంతో పట్టుదలతో ఎన్నో అడ్డంకులను ఎదుర్కొంటూ తన లక్ష్యాన్ని సాధించే వరకు వెనుకడుగు వేయకుండా ప్రజలకు సేవ చేస్తున్నాడు. మంచి రాజకీయ నాయకుడిగా ప్రజల సంక్షేమంపై దృష్టి పెడుతూ నిజాయితీ ,ఓర్పు మంచి కమ్యూనికేషన్, వ్యూహాత్మక ఆలోచన, ప్రజలతో మమేకమయ్యే గుణము ,సానుభూతి, ధైర్యం, క్రమశిక్షణతో ప్రజలకు ప్రజాసేవ చేయాలని తపన మరియు సామాజిక స్పృహ వంటి అనేక లక్షణాలతో ప్రజలను ఆకట్టుకుంటూ జన సంక్షేమంపై దృష్టి పెడుతూ ప్రజల సమస్యలను అర్థం చేసుకొని పరిష్కరించడానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని ప్రజల విశ్వాసం. ఓర్పు మరియు సహనం ఉన్న వ్యక్తి టి.టి.ఆర్ కష్ట సమయాలలో కూడా ఓపికతో వ్యవహరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు టి.టి.ఆర్. ఆయన కష్టసమయాలలో కూడా ఓపికతో వ్యవహరిస్తూ తన ఆలోచనలను విధానాలను ప్రజలకు స్పష్టంగా వివరించడం తనదైన వ్యూహాత్మక ఆలోచనతో వినూత్నంగా, లోతుగా ఆలోచించి సమస్యలను పరిష్కరిస్తాడని ప్రజలలో ఆయనకు ఒక మంచి పేరు ఉన్నది. ప్రజలకు ఏదైనా సమస్య వచ్చినప్పుడు ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకోవడం వారిలో ఒకరిగా మెలగడం ప్రజల బాధలను అర్థం చేసుకొని వారిపట్ల సానుభూతి చూపించడం. సరైన నిర్ణయాలు తీసుకోవడంలో ప్రజల కోసం నిలుస్తూ వారికి ధైర్యంగా ఉంటూ ప్రజల అభిమానాన్ని సంపాదించాడు. వ్యక్తిగతంగా, రాజకీయంగా, ఒక క్రమశిక్షణ పాటిస్తూ ప్రజాసేవ చేయాలనే ఒక తపనతో స్వార్థం లేకుండా ప్రజలకు సేవ చేయాలనే బలమైన కోరికతో ముందుకు వెళ్తున్నాడు. అదేవిధంగా సమాజంలోని వివిధ వర్గాల ప్రజలు సమస్యలతో ఆయన వద్దకు వెళ్ళినప్పుడు ఓపికతో ఒక సామాజిక స్పృహతో వాటిని తీర్చడానికి కృషి చేయడంలో తన వంతు పాత్ర పోషిస్తూ వారికి అండగా నిలవడమే తాతిరెడ్డి తులసిరెడ్డి గారి లక్ష్యం అందుకే ఆయన వెంట ప్రజలు అభిమానంతో నడుస్తున్నారు భవిష్యత్తులో ఆయనకు భగవంతుని ఆశీస్సులతో రాజకీయం పదవులు దక్కాలని కోరుకుందాం.

